స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు మండల స్థాయి ఎంపిక పోటీలు

ధర్మారం,జూన్23:2024-25 విద్యా సంవత్సరంలో స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 25న నిర్వహించనున్నట్లు ఎంఈవో ఛాయాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రభుత్వ,ప్రభుత్వమోదిత పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థాని ఎమ్మార్సీ ఆవరణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడా పోటీలకు హాజరయ్య విద్యార్థులు మూడో తరగతి పూర్తి చేసి ఉండాని, 2015 సెప్టెంబర్ 01 నుంచి 2016 ఆగస్టు 31లోగా జన్మించి ఉండాలని పేర్కొన్నారు. సెలక్షన్‌కు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి స్టడీ సర్టిఫికెట్, తహసీల్దార్/పంచాయతీ సెక్రటరీ జారీ చేసిన పుట్టిన తేదీ ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు,పది పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, తహసీల్దార్ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం వెంట తీసుకురావాలని సూచించారు. ఉదయం 8 గంటలకు పోటీలకు హాజరు కావాలని సూచించారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, జూన్23: స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు గాను మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఈనెల 25న ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో సురేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9247683220, 9177964751లలో లో సంప్రదించాలని సూచించారు. సకాలంలో చేరుకోవాలని పేర్కొన్నారు.

నాగెపల్లిలో..

రామగిరి, జూన్ 23: మండలంలోని నాగెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25న మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో సురేందర్ కుమార్ తెలిపారు. విద్యార్థులు సకాలంలో ఎంపిక పోటీకలు హాజరు కావాలని సూచించారు.

నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళి

పెద్దపల్లి టౌన్, జూన్ 23: జాతీయ సమైక్యత కోసం తన ప్రాణాలర్పించిన మహానేత శ్యామా ప్రసాద్‌ముఖర్జీ అని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బలిదాన్ దివస్ నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ నాయకులు దాడి సంతోష్, కావేటి రాజగోపాల్, కోదాటి రమణరావు, రాజం మహంత కృష్ణ, పెంజర్ల రాకేశ్, రమేశ్, సతీశ్, కందుల రాజేందర్, మహేశ్, వినయ్, వంశీ, వేణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ధర్మారం,జూన్23: పత్తిపాకలో ఆదివారం పోచమ్మ బోనాలు ఉత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలో పోచమ్మ గుడి నిర్మించి ఏడాది కావస్తుండడంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు అమ్మవారికి బోనాలు చేశారు. గ్రామ కూడలిలోని బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం ఊరేగింపుగా పోచమ్మ గుడి దాకా ఊరేగింపుగా బోనాలతో తరలి వచ్చారు. అనంతరం మహిళలు గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించారు.ఈనెల 26,27 తేదీలలో నిర్వహించే ఎల్లనం పుడు కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని గ్రామస్తులు తెలిపారు.

పత్తి చేనులో ఎడ్ల నాగలితో అచ్చు కొడుతున్న రైతులు

సాగుకు వేళాయే

- పత్తి చేన్లు, పొలాల్లో రైతుల సందడి

పత్తి చేనులో పత్తి గింజలు నాటుతున్న వ్యవసాయ కూలీలు

మంథని/మంథని రూరల్, జూన్ 23: వానా కాలం పంటల సాగు ప్రారంభం కావడంతో పత్తి చేన్లల్లో, పొలాల్లో రైతన్నల సందడి కొనసాగుతుంది. నాలుగు రోజులుగా వానలు కురుస్తుండడంతో రైతలు వ్యవసాయ పనులను షురూ చేశారు. ఉదయాన్నే చేన్లు, పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయ పనులను చేసుకుంటూ బిజీ.. బిజీగా గడుపుతున్నారు. చేన్లు, పొలాలను దుక్కి దున్నుకోవడంతో పాటు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసుకుంటారు. పత్తి చేన్లలో ట్రాక్టర్లతో దుక్కి దున్నుకోవడం, ఎడ్ల నాగళ్లతో అచ్చు కొట్టుకోవడంతో పాటు పత్తి గింజలను వేస్తున్నారు. దీంతో చేన్లు, పొలాల్లో రైతులు, వ్యవసాయ కూలీల సందడి కొనసాగుతుంది. పత్తి చేన్లలో పత్తి విత్తనాలు నాటడంతో పాటు వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న రైతులు, కూలీలను సందడిని నమస్తే తెలంగాణ ఆదివారం తన కెమెరాలో బంధించింది.

పూజల్లో పాల్గొన్న ట్రాక్టర్ యాజమానులు

వర్షాలు కురవాలని పూజలు

ధర్మారం,జూన్23:వానలు బాగా కురవాలని వేడుకుంటూ కొత్తూరులోని ట్రాక్టర్ యజమానులు గ్రామదేవతలకు పూజల చేశారు. మృగశిర కార్తె ముగిసిన వర్షాలు కురవక పోవడంతో వ్యవసాయ పనులు చేయడానికి ట్రాక్టర్ యజమానులకు ఉపాధి లేకుండా పోయింది. దీంతో గ్రామంలోని సుమారు 60 ట్రాక్టర్లను అలంకరించి వాటిని ప్రదర్శించారు. ముందుగా రోడ్డు మైసమ్మకు మొక్కులు సమర్పించారు.అనంతరం శివాలయాన్ని సందర్శించారు. వాహనాలతో సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్దకు,శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి గుడికి వెళ్లి పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయ పనులు మొదలు కావాలని అందరు సుభిక్షంగా ఉండాలని ట్రాక్టర్ యజమానులు దేవుళ్లకు మొక్కుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్, జూన్23: మల్యాల మోడల్ స్కూల్ లో ఇంటర్ లో కామర్స్, 9,10వ తరగతిలో సాంఘికశాస్త్రం బోధనకు గంటల ప్రాతిపదికన అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. పీజీ కామర్స్‌లో 50శాతం మార్కులతో పాసై, బీఈడీ అర్హత కలిగి, ఆంగ్ల మాధ్యమంలో బోధించే నైపుణ్యం ఉండాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్‌తో సోమవారం పాఠశాలలో జరిగే డెమో కు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9912287417 లో సంప్రదించాలన్నారు.

30న అఖిల భారత యాదవ మహాసభ సమావేశం

మంథని, జూన్ 23: అఖిల భారత యాదవ మహా సభ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడత పర్వతాలు యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 30న మంథని లోని గౌతమేశ్వరాలయ సమీపంలోని గోదావరి తీరాన ఉదయం 11గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో మంథని మండల, యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. సమావేశానికి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి యాదవులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ కార్మికుల ప్రాణాలకు విలువ లేదా?

రామగిరి, జూన్ 23: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ప్రాణాలకు యాజమన్యం విలువ ఇవ్వడం లేదని బీఎస్పీ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ ఆరోపించారు. ఆర్జీ-2 పరిధిలోని వకీల్‌పల్లి గనిలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన జనగామ శర్మ అనే కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే గమ్యం నినాదం రాతల్లో తప్పితే ఆచరణలో ఎక్కడ కూడా లేదన్నారు. 7 ఎల్ఈపీ గనిలో మాస్టర్ల బేస్‌లో టెండర్ పొంది వకీల్‌పల్లి గనిలో వెల్డర్ పనులు నిర్వహించడం టెండర్ నిబంధనలకు విరుద్ధమని, ఫస్ట్ షిఫ్టు పనులకు మాత్రమే అనుమతులు పొంది రాత్రి 9 గం.ల దాకా పని చేయడంతో ప్రమాదానికి గురైనట్లు పేర్కొన్నారు. గుండెపోటుగా, పిడ్స్‌గా చిత్రీకరించే విధంగా యాజమాన్యం వ్యవహరించడం బాధాకరమన్నారు. గని ప్రమాదంపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

జ్యోతినగర్, జూన్ 23: ఎన్టీపీసీ పట్టణ పరిధి ఇందిరమ్మకాలనీలోని హనుమాన్ దేవాలయం ఆలయం, అభివృద్ధి కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మడిపెల్లి మల్లేశ్, తోట కుమారస్వామి, పసుల ప్రకాశ్, అధ్యక్షులుగా పిన్నింటి రంగారెడ్డి, ప్రధానకార్యదర్శిగా వేల్పుల బానేశ్, వొళ్ళ విశ్వనాథ్, చిప్ప మల్లేశ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, మాటేటి సమ్మయ్య, రేడపాక లక్ష్మణ్, బొల్లంపల్లి ప్రభాకర్‌గౌడ్, బ్యాంకు కుమార్, కోశాధికారిగా కలిపాక మహిపాల్‌రెడ్డితో పాటు సలహాదరులను ఎన్నుకున్నారు.

నేడు వారసంత వేలం

ధర్మారం,జూన్23: మండల కేంద్రంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వారసంతకు సోమవారం వేలం నిర్వహించనున్నట్లు కార్యదర్శి లక్ష్మణ్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జీపీ ఆవరణలో వేలం పాట చేపడుతామని వివరించారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.50 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల వారు ఈ వేలంలో పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం

కోదండరాములును సన్మానిస్తున్న క్లబ్ కొత్త అధ్యక్షుడు రవీందర్ శెట్టి,సభ్యులు

ధర్మారం,జూన్23: లయన్స్ క్లబ్ 328 ధర్మారం మండల కమిటీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం మండలంలోని బొమ్మారెడ్డిపల్లి మహేశ్వర ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ జిల్లా ఫస్ట్ ఉప గవర్నర్ సింహరాజు కోదండరాములు హాజరయ్యారు.

క్లబ్ అధ్యక్షుడిగా తలమక్కి రవీందర్ శెట్టి, కార్యదర్శి అబ్దుల్ ముజాయిద్, కోశాధికారిగా కట్ట రమేశ్, వీపీ-1గా ఇప్ప మల్లేశం,వీపీ-2 బొట్ల లక్ష్మీనర్సయ్య, వీపీ-3 నాడెం శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి కుంట రాజు,పీఆర్‌వో విట్ట రవి, కార్యవర్గ సభ్యులు, కొత్తగా క్లబ్‌లో చేరిన సభ్యులు కొలుముల దామోదర్,కొత్త మోహన్, గోనె దేవయ్య, కొంటూరు ప్రతాప్,ధరణి మహిళ నూతన క్లబ్ అధ్యక్షురాలు కామని మంజులు,కార్యదర్శి తన్నీరు పద్మ,కోశాధికారి నాడెం శ్రీవిద్య, వీపీ చింతపండు జలజలతో ఆయన పదవీ ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ధరణి మహిళ క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ హాజరయ్యారు. క్లబ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు. పుచ్చకాయల మునీందర్ అధ్యక్షత వహించగా, డీసీఎస్ శ్రీనివాస్ రావు, డీసీపీ ఇరుకుల్ల ఆనంద్,ఆర్‌సీ రాజేందర్, జడ్‌సీ కామని శ్రీనివాస్, సభ్యులు ఉప్పులంచ దయానంద్, చింతపండు నర్సింగం పాల్గొన్నారు.

రూ. 100 కోట్లతో రామగుండం అభివృద్ధి

గోదావరిఖని, జూన్ 23: రామగుండం నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన రూ. 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులతో వేగవంతం చేయనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో నియోజకవర్గానా రూ. 100కోట్ల నిధులు వచ్చాయని వాటిని సద్వినియోగం చేసుకోని ఈప ఱ్రంతం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రామగుండం నడిఒడ్డున గోదావరిఖని పట్టణంలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో నాలుగు డివిజన్‌ల్లో కలయికగా ఉన్న ఈ ప్రాంతంలో రూ. 30 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల సుందరీకరణ పనులు చేపడుతామన్నారు. అంతర్గత రోడ్ల అభివృద్ధికి రూ. 20కోట్లు, ప్రధాన రహదారులకు మరో రూ. 1ఏ కోట్లు, పెద్ద డ్రైనేజీ కాలువల నిర్మాణంకు రూ.10కోట్లు కేటాయింపు, మంచినీటి సరఫరాకు రూ. 5కోట్ల చోప్పున కేటాయించారని, రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇక్కడ నాయకులు మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస్, సుజాత, తదితరులు ఉన్నారు.

సింగరేణిని కాపాడుకోవడానికి కార్మికులు ఐక్యం కావాలి

సంతాపం వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- గనుల ప్రైవేటీకరణపై కేంద్ర, రాష్ట్రాలను వ్యతిరేకించాలి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జూన్ 23: సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడానికి కార్మికులంతా ఐక్యం కావాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలం ద్వారా అమ్మడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి పట్ల అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకించాలన్నారు. ఐక్యపోరాటాలతో సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థను లాభాల్లో నడిపించడానికి ఎంతగానో కృషి చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, జావిద్ భాష, మెతుకు దేవరాజు, కళావతి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

బీఆర్ఎస్ కార్యకర్త, ఇంద్రజాలికుడు మేజిక్‌రాజా మాతృమూర్తి కర్న లక్ష్మీకాంత ఇటీవల మృతి చెందగా ,మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ విఠల్‌నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మీకాంత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

జ్యోతినగర్, జూన్ 23: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు చిలుక శంకర్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీపీసీ లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ధర్నా కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ ప్రకారం ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 27వేలు అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్, కనీస వేతనాల జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఐఎఫ్‌టీయూ నాయకులు బుచ్చయ్య, ఆర్ రాయమల్లు, వసంత్, బీ రాజయ్య, రాజు, రాజయ్య, కొమురయ్య, స్వామి, చంద్రయ్య, శ్రీనివాస్, రాజయ్య, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలి

రామగిరి, జూన్ 23: బీజేపీ ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తరలిరావాలని ఐఎఫ్‌టీయూ కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 ఓసీపీ-1,2లలో ఆదివారం జరిగిన గేట్ మీటింగులలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభు త్వం ఏర్పడిన వెంటనే ప్రధాని మోడీ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని, అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని మాట్లాడటం కార్మిక వర్గం వ్యతిరేకించాలన్నారు. ఇందుకు నిరసనగా జరిగే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మట్ట ఓదెలు, శ్రీనివాస్, సది, గట్టు మురళి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం

పెద్దపల్లి, జూన్23: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి ఎలైట్ 8వ అధ్యక్షుడిగా భీమిశెట్టి భాస్కరరావు, కార్యదర్శిగా కనపర్తి అనిల్ చారి , కోశాధికారిగా తాటికొండ వినోద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం పట్టణంలో సిరి ఫంక్షన్ హాల్‌లో లైన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి ఎలైట్ 2024 -25 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లయన్ డాక్టర్ విజయ పాల్గొని కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు భీమిశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి క్లబ్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తానన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బండ బాబురావు, వాలెట్ శ్రీనివాస్, ఆనంద్, జయప్రకాశ్, జైపాల్ రెడ్డి, అశోక్ కుమార్, సేగంటి నరేష్, సంపత్ రావు, రేకులపల్లి సుష్మ , అల్లంకి శ్రీనివాస్, బత్తుల రమేష్, గుజ్జుల కుమార్, ఆనంద్, తడుపునూరు శ్రీనివాస్, చంద్రగిరి వంశీరాజ్, లైసెట్టి బిక్షపతి, పిట్ట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పెద్దపల్లి రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆత్మీయ సమ్మేళనం

జ్యోతినగర్, జూన్ 23: రామగుండం పట్టణం అంగడి బజార్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తాము చదవుకున్న పాఠశాల ఇందుకు వేదికైంది. అప్పటి విద్యార్థులంతా కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పొద్దంతా ఆటపాటలతో ఆనందంగా గడిపారు. చదువు చెప్పిన గురువులు జ్ఞానమ్మ, సరోజన, శంకరయ్యను సన్మానించి పాదాభివందనం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు అర్జున్, సతీశ్, గంగాప్రసాద్, రవి, సతీశ్, సలీమ్‌బేగ్, అశోక్, సునీత, సుజాత, రమ్య, ఫిరుదోస్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

పెద్దపల్లిరూరల్, జూన్ 23: పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2003-06 బ్యాచ్ బీకాం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. అప్పటి గురువులను సన్మానించారు.తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినర్సయ్య, అధ్యాపకులు పరుశరాం, కృష్ణ, ఆంజనేయులు విద్యార్థులు హరిబాబు,కృష్ణ, కిరణ్, వంశీకృష్ణ, మహేందర్, కార్తీక్, ఉమాదేవి, సుమతి,నాగజ్యోతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి

- కాంగ్రెస్ నాయకుడి తీరుపై మహిళా కార్యకర్త ఆవేదన

మంథని, జూన్ 23 : భర్తకు దూరంగా తల్లిగారి ఇంటి వద్ద ఉంటున్న తనకు మాయ మాటలతో దగ్గరై.. తనను, తన పిల్లలను చంపుతానని బెదిరించి రామగిరి మండలం బేగంపేటచెందిన కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి శివకుమార్ తనను లొంగదీసుకున్నాడని, తొమ్మిదేళ్లుగా తనతో సహజీవనం చేసి తన వద్ద రూ.5 లక్షల నగదుతో పాటు 5 తులాల బంగారాన్ని కాజేశాడని ఓ మహిళా కాంగ్రెస్ కార్యకర్త తనకు జరిగిన అన్యాయాన్ని ఏకరువు పెట్టింది. ఈ మేరకు ఆమె ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడింది. తనకు, తన భర్తకు గొడవలు కాగా, భర్తను వదిలి, కొడుకులతో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో బేగంపేటకు కాంగ్రెస్ నాయకుడు దాసరి శివకుమార్‌తో తనకు పరిచయం ఏర్పడిందని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో వచ్చి తనతో శారీరకంగా కలవాలని బలవంతపెట్టినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పింది. దీంతో తన ఇద్దరి పిల్లలను చంపేస్తానని బెదిరించాడని తెలిపింది. వేరే పెళ్లి చేసుకోనని, తనతోనే కలిసి ఉంటానని శివకుమార్ చెప్పడంతో అతని మాటలను నమ్మి వేరే ఇంటిని అద్దెకు తీసుకొని తొమ్మిదేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు వివరించింది. తర వద్ద దాదాపు రూ.5 లక్షలతో పాటు 5 తులాల బంగారం తీసుకున్నాడని తెలిపింది. తనను పెళ్లి చేసుకోవాలని, తీసుకున్న డబ్బు, బంగారం ఇవ్వాలని కోరగా గొడవలకు దిగడం మొదలు పెట్టాడని వాపోయింది. దీంతో చేసేదేమీ లేక గత నెల 22న తన పుట్టింటికి వెళ్లి పోయేందుకు సిద్ధమవుతుండగా శివకుమార్, అతని తమ్ముడు శ్రీనివాస్, చెల్లెలు బందారపు సంధ్య, అమ్మ దాసరి సత్తమ్మ తాను అద్దెకు ఉంటున్న ఇంటికి వచ్చి''నీకు డబ్బులు, బంగారం ఇచ్చేది లేదు, అసలు నీకు బాకే లేదు'' అని ఇష్టం వచ్చినట్లుగా దాడి చేశారని తెలిపింది. ''బంగారం, డబ్బులు తీసుకున్నట్టు అందరికీ చెప్తున్నావటా.. ఇప్పుడు నా గవర్నమెంట్ ఉంది.. నాకు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ఆశీస్సులున్నయ్. నిన్ను చంపినా కూడా ఎవరూ నన్ను ఏమీ చేయలేరు.. నిన్ను చంపి జైలుకు అలా వెళ్లి.. ఇలా వస్తా'' అంటూ వందల మంది చూస్తుండగానే తన పై దాడి చేశారని కన్నీటి పర్యంతమైంది. వారు తనను ఎక్కడ చంపుతారోననే భయంతో తమ అమ్మవాళ్ల ఇంటికి పారిపోయానని, రెండు రోజుల తరువాత ఈ విషయంపై రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ఆ తర్వాత రామగుండం సీపీ, పెద్దపల్లి డీసీపీ, మంథని సీఐని సైతం కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు తెలిపింది. తనపై దాడి చేసిన వారెవరిపైనా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వాపోయింది. రామగిరి మండలంలోని కాంగ్రెస్ నాయకులకు సైతం కలిసి తన బాధ విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని, శివకుమార్‌కు మద్దతుగానే మాట్లాడుతున్నారని, తనకు జరిగిన అన్యాయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లేందుకు మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగా, అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ కమాన్‌పూర్ మండలాధ్యక్షుడు వైనాల రాజు తనను బెదిరింపులకు గురి చేశాడని తెలిపింది. ''దాసరి శివకుమార్‌ను నువ్వు ఏమీ చేయలేవని.. అతని జోలికి వస్తే నిన్ను చంపి 15 రోజుల్లో కోర్టు నుంచి తిరిగి వస్తాడు'' అంటూ బెదిరించాడని వాపోయింది. శివకుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లుగా చెప్తున్నారని, కానీ పార్టీలోనే ఆయన కొనసాగుతున్నాడని, ఈ విషయాన్ని గ్రహించాలని కోరింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పని చేసిన తనలాంటి కార్యకర్తకే న్యాయం జరగక పోతే ఇంకా ఎవరికి జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు, పోలీస్ ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని కోరింది. తనకు, తన పిల్లలకు ప్రాణ భయం ఉందని, పోలీసులే రక్షణ కల్పించాలని వేడుకున్నది. తీసుకున్న డబ్బులు, బంగారాన్ని తిరిగి ఇప్పించడంతో పాటు శివకుమార్ ఇంటికి తనకు చెందేలా చేయాలని, శివకుమార్, ఆయన కుటుంబ సభ్యులను శిక్షించాలని కోరింది.

బీఆర్ఎస్ నేత కౌశికహరికి ఘన సన్మానం

బీఆర్ఎస్ నేత కౌశిక హరి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

అంతర్గాం, జూన్ 23: కేశోరాం సిమెంట్ కర్మాగారంలో నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడు, బీ